క్లుప్తంగా

ప్రమాద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలి



పోలీసులను వివరాలు అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌రెడ్డి

భువనగిరి : పట్టణంలోని జగదేవ్‌పూర్ చౌరస్తా వద్ద ప్రమాద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి అన్నారు. పట్టణంలోని జగదేవ్‌పూర్ చౌరస్తా వద్ద ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాద సంఘటన స్థలాన్ని ఆయన పరిశీలించారు. రోడ్డు ప్రమాద సంఘటన గురించి అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అవెజ్ చిస్తీ, మాజీ మున్సిపల్ చైర్మన్ వెంకటేశ్వర్లు, పార్టీ పట్టణ కమిటీ అధ్యక్షుడు కూర వెంకటేశం ఉన్నారు.

ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి

భువనగిరి : పట్టణంలోని జగదేవ్‌పూర్ చౌరస్తా వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలకు ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందించాలన్నారు. పట్టణంలోని ప్రధాన కూడళ్లలో ప్రమాద హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. కాలినడకన వెళ్లే వారికి ఫుట్ పాత్‌లను అందుబాటులోకి తీసుకురావాలన్నారు. రోడ్డుపై జీబ్రా క్రాసింగ్ సిగ్నల్స్‌ను ఏర్పాటు చేయడంతో పాటు ప్రతి కూడలిలో ట్రాఫిక్ పోలీస్‌లు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.

ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

భువనగిరి : ఉద్యకారుల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చంద్రన్న ప్రసాద్ అన్నారు. ఆదివారం పట్టణంలో ఏర్పాటు చేసిన కోర్ కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.కమిటీ జిల్లా కన్వీనర్ సంగిశెట్టి క్రిష్టఫర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో నాయకులు బట్టు రాంచంద్రయ్య, ఎర్ర జాన్సన్, ఎండీ జహంగీర్,లావణ్య, వేముల యాదగిరి,నాగరాజు, బాలలక్ష్మీ, కొండాపురం శ్రీను,బాలస్వామి, పరమేష్,సత్తయ్య, స్వామి పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఆవిర్భావ దినోత్సవం

వలిగొండ : మండల కేంద్రంలో ఆదివారం ఎరుకుల హక్కుల పోరాట సమితి ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎరుకల హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షుడు ఉండాడి ఆంజనేయులు జెండా ఆవిష్కరించి మాట్లాడారు. ఎరుకల హక్కుల సాధనకు ఈ నెల 10న హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించే సమావేశానికి ఎరుకల కులస్తులు అధిక సంఖ్యలో తరలి రావాలన్నారు. ఈ కార్యక్రమంలో నరసింహ, కృష్ణ, పత్యపు లక్ష్మయ్య, నరసింహ, కుమార్, శ్రీను, సాయి పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత



ఆర్థికసాయం అందజేస్తున్న నాయకులు

సంస్థాన్ నారాయణపురం: మండలంలోని చిమిర్యాల గ్రామానికి చెందిన ఆరుట్ల వెంకటేశ్ ఇటీవల మృతి చెందాడు. బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ గంగడి మనోహర్‌రెడ్డి రూ.50వేలు, పార్టీ మండల శాఖ తరపున రూ.30వేలు, గ్రామ శాఖ తరపున రూ.70, 500 లను ఆదివారం మృతుడి కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు సుర్వి రాజుగౌడ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దోనూరి వీరారెడ్డి, గడ్డం స్వామి, సుర్వి వెంకటేశం, సుధాకర్‌రెడ్డి, శివకుమార్, యాదయ్య, నగేష్, నర్సిరెడ్డి, రవీందర్‌రెడ్డి, శ్రీను, కుమార్, గణేష్, కిరణ్, సంతోష్ పాల్గొన్నారు. మండలంలోని కాశీగూడెం గ్రామానికి చెందిన సయ్యద్ హుస్సేన్ ఇటీవల మృతి చెందాడు. 2000–21బ్యాచ్‌కు చెందిన పూర్వ వి ద్యార్థులు ఆదివారం మృతుడి కుటుంబాన్ని పరామర్శించి రూ.30వేల ఆర్థికసాయం అందజేశారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

మోత్కూరు : మండల కేంద్రంలో పెయింటర్స్ సంఘం సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మోత్కూరు మండల పెయింటర్స్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బండెల శ్రీనివాస్, గౌరవ అధ్యక్షులుగా బూడిద మల్లేష్, పందుల యాదగిరి, గౌరవ సలహాదారులుగా పల్లెర్ల కుమారస్వామి, ఉపాధ్యక్షులుగా చింత రవి, ప్రధాన కార్యదర్శిగా బండ చంద్రారెడ్డి, కార్యదర్శిగా కూరెళ్ల వెంకటేష్ ఎన్నికయ్యారు.

కంఠం సాయిలుకు నివాళి

యాదగిరిగుట్ట రూరల్ : మండలంలోని కమఠంగూడెం గ్రామానికి చెందిన కంఠం సాయిలు మృతి చెందారు. ఆదివారం కంఠం సాయిలు మృతదేహాన్ని పలువురు సీపీఐ నాయకులు సందర్శించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల అధ్యక్షుడు కల్లెపల్లి మహేందర్, జిల్లా కార్యవర్గ సభ్యులు కొల్లూరు రాజయ్య, నమిలె సంజీవయ్య, మెహన్, రాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రహరీలు లేక పరేషాన్

- ప్రభుత్వ పాఠశాలలకు కరువైన రక్షణ
- మూగ జీవాలు, విష కీటకాల సంచారం
- ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు



ప్రహరీ లేని మర్రిగూడెం ప్రాథమిక పాఠశాల

యాదగిరిగుట్ట రూరల్: మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలలకు ప్రహరీలు లేక రక్షణ కరువైంది. దీంతో పాఠశాలల ఆవరణలో పందులు, కుక్కలు పశువులు స్వైరవిహారం చేస్తున్నాయి. తరగతి గదుల్లోకి విష కీటకాలు వస్తుండడంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు భయాందోళనకు గురవుతున్నారు. ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని చదువుకోవాల్సిన పరిస్థితి నెలకొందని పలువురు విద్యార్థులు వాపోతున్నారు. పాఠశాలల ఆవరణలో మొక్కలు పెంచుతున్నా ప్రహరీలు లేకపోవడంతో వాటిని కాపాడలేకపోతున్నామని పలువురు ఉపాధ్యాయులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా అభివృద్ధి చేస్తున్నామని పాలకులు మాటలు చెబుతున్నా.. క్షేత్ర స్థాయిలో ఆ పరిస్థితి లేదని పలువురు విమర్శిస్తున్నారు.

మండలంలో ఇలా..

మండలంలో 46 పాఠశాలలు ఉన్నాయి. వీటిలో ప్రాథమిక పాఠశాలలు 32. ప్రాథమికోన్నత పాఠశాలలు 12, అప్పర్ ప్రైమరీ పాఠశాలలు 2 ఉన్నాయి..ఇందులో యాదగిరిగుట్ట మెయిన్ రోడ్ ప్రాథమిక పాఠశాల, కాచారం, చిన్నకందుకూరు, ప్రాథమికోన్నత పాఠశాల, మైలార్‌గడ్డ తండా మర్రిగూడెం, గౌరాయపల్లి, ధర్మారెడ్డిగూడెం ప్రాథమిక పాఠశాలు, మల్లాపురం ఎస్సీ కాలనీ ప్రాథమిక పాఠశాలలు ప్రహరీలు లేకుండా ఉన్నాయి. ఇటీవల దాతర్‌పల్లి ప్రాథమికోన్నత పాఠశాలకు ప్రహరీకి శంకుస్థాపన చేశారు. అధికారులు స్పందించి ప్రహరీలు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

భయాందోళనకు గురవుతున్నాం



“మా ఊరి పాఠశాలలో సరైన సదుపాయాలు లేక ఇబ్బందులు పడుతున్నాం. బడి చుట్టూ ప్రహరీ గేటు లేదు. బడికి వచ్చే పోయే క్రమంలో ఆడుకునే సమయంలో విష పురుగులు వస్తుండడంతో భయాందోళనకు గురవుతున్నాం. వంట గది కూడా బాగా లేదు వర్షం వస్తే కురుస్తుంది. ప్రభుత్వాధికారులు స్పందించి పాఠశాలలో అన్ని వసతులను కల్పించాలని కోరుతున్నాం.

– బోడ ధరణి, విద్యార్థిని, మర్రిగూడెం

సమస్యలు పరిష్కరించాలి



“మర్రిగూడెం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో మౌలిక వసతులు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. పాఠశాలలో బాత్రూమ్‌లు సరిగ్గా లేవు. ప్రహరీ లేకపోవడం విష కీటకాల ప్రమాదం కూడా పొంచి ఉంది. వంటగది కూడా సక్రమంగా లేదు. వానొస్తే కురుస్తుంది. విద్యార్థుల భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకుని, ప్రజాప్రతినిధులు అన్నిరకాల మౌలిక సదుపాయాలు కల్పించి, సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నాం.

– శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయుడు

అర్హులందరికీ సంక్షేమ పథకాలు : ఎమ్మెల్యే



సీసీరోడ్డు పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వేముల వీరేశం

రామన్నపేట : అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తామని ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. ఆదివారం మండలంలోని ముత్తిరెడ్డిగూడెం, జనంపల్లి గ్రామాల్లో సీసీరోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. సర్నేనిగూడెం,ఇస్కిళ్ల కక్కిరేణి గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదేళ్ల నిరీక్షణ అనంతరం పేదలకు రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసిన ఘనత సీఎం రేవంత్‌రెడ్డికి దక్కుతుందని తెలిపారు. ధర్మారెడ్డిపల్లి కాలువ ఆధునీకరణ పనులను త్వరితగతిన పూర్తిచేసి వచ్చే వానాకాలం సీజన్ నాటికి చివరిభూములకు సాగునీరు అందించడం జరుగుతుందన్నారు. ఆయనవెంట మార్కెట్ వైస్‌చైర్మెన్ సిరిగిరెడ్డి మల్లారెడ్డి, పీఏసీఎస్ చైర్మెన్ నంద్యాల భిక్షంరెడ్డి, ఎంపీడీఓ ఎ.రాములు నాయకులు గంగుల వెంకటరాజిరెడ్డి, జినుకల ప్రభాకర్, నర్ర నర్సింహ, సంగిశెట్టి సుదర్శన్, బండ దామోదర్‌రెడ్డి, పిట్ట వెంకట్ రెడ్డి, మల్లెబోయిన రాజు, చలమల్ల లింగారెడ్డి, గంగదేవి వెంకటేశం,ఆడెపు రాజు, బండ అంజిరెడ్డి, కన్నెబోయిన అయిలయ్య, వట్టి మహిపాల్‌రెడ్డి, గంగదేవి లింగస్వామి పాల్గొన్నారు.

రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలి

భువనగిరి : ఈ నెల 5న భువనగిరి పట్టణంలో నిర్వహించనున్న సీపీఎం పట్టణ స్థాయి రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని పార్టీ పటణ కమిటీ ప్రధాన కార్యదర్శి మాయ కృష్ణ అన్నారు. ఆదివారం పట్టణంలో జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పార్టీ సభ్యులు, పట్టణ కమిటీ సభ్యులు సకాలంలో హాజరు కావాలని కోరారు. సమావేశంలో పార్టీ పట్టణ కార్యవర్గ సభ్యులు గంధమల్ల మాతయ్య, వనం రాజు, కల్లూరి నాగరాణి, వెంకటేష్, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

సీసీ కెమెరాలు ప్రారంభం



సీసీ కెమెరాలు ప్రారంభిస్తున్న ట్రస్ట్ సభ్యులు

యాదగిరిగుట్ట రూరల్ : మండలంలోని మల్లాపరం గ్రామంలోని శ్రీ దేవానాయక్ మర్రి ఆలయంలో దేవానాయక్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సీసీ కెమరాలను ఆదివారం ప్రారంభించారు. కార్యక్రమంలో ఆలయ పూజారి ధరావత్ వెల్మ నాయక్, భాగ్యానాయక్, రవీందర్ నాయక్, అమర్ సింగ్, జై.గిరిసింగ్, డి.శంకర్ ఉపేందర్, ఎల్. కృష్ణ, డి. మున్నా, గూడూరి జగన్ కృష్ణా నాయక్, రాము, ఉపేందర్, సందీప్ పాల్గొన్నారు.

బీజేపీతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం



భువనగిరి : ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న కాసం వెంకటేశ్వర్లు

భువనగిరి : బీజేపీతోనే గ్రామాలాభివృద్ధి సాధ్యమవుతుందని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు అన్నారు. పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం మండలంలోని హన్మాపురం గ్రామంలో ఇంటింటికీ బీజేపీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వం మార్పు పేరుతో ప్రజలను దారుణంగా మోసం చేసిందన్నారు. తెలంగాణలో బీఆర్ఎస్ అరాచక పాలన కొనసాగింపుగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉందన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెబుతారన్నారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు అశోక్, మండల కమిటీ అధ్యక్షుడు సురేష్‌రెడ్డి, మండల కార్యదర్శులు వినోద్‌కుమార్, అనిల్‌గౌడ్, సురేష్, క్యాసాని శ్రీనివాస్,వెంకటేష్, మాణిక్యంరెడ్డి,జ్ఞానేశ్వర్,నాగరాజు, బాలకృష్ణ, ఉపేందర్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర పథకాలను ప్రజలకు వివరించాలి

వలిగొండ : కేంద్ర ప్రభుత్వం పేద ప్రజలకు అందజేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరికి వివరించాలని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి చందా మహేందర్ గుప్తా అన్నారు. ఆదివారం మండలంలోని నాగారంలో ఇంటింటికీ బీజేపీ – ప్రతి ఇంటికి బూత్ అధ్యక్షుడు అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు ఏలే చంద్రశేఖర్, కొప్పుల యాదిరెడ్డి, బోళ్ల సుదర్శన్, కందుల తానేష, కొంపల్లి పుండరీకం, కట్ట భిక్షం, గంగాధరీ దయాకర్, మందుల నాగరాజు , లోడే లింగస్వామి గౌడ్, ఎదురుగట్ల వెంకటేశం, పోలు నాగయ్య, గొలనుకొండ అశోకు, ఎర్రబోలు జంగయ్య, నాగరాజు పాల్గొన్నారు.

ఇంటింటికీ బీజేపీ

సంస్థాన్ నారాయణపురం : మండలంలోని చిమిర్యాల గ్రామంలో బీజేపీ ఆధ్వర్యంలో ఆదివారం ఇంటింటికీ బీజేపీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దోనూరి వీరారెడ్డి, బోడ శివకుమార్, గడ్డం స్వామి, సుర్వి వెంకటేశం, సుధాకర్‌రెడ్డి, యాదయ్య, నగేష్, నర్సిరెడ్డి, రవీందర్‌రెడ్డి, శ్రీను, కుమార్, గణేష్, కిరణ్, సంతోష్ పాల్గొన్నారు.

తుర్కపల్లి: గ్రామాల అభివృద్ధి బీజేపీతోనే సాధ్యమని బీజేపీ మండల అధ్యక్షుడు మేకల శ్రీనివాస్ యాదవ్ అన్నారు. మండలంలోని మాదాపూరం గ్రామంలో ఆదివారం ఇంటింటికీ బీజేపీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామీణ అభివృద్ధి కాంగ్రెస్ గాలికి వదిలేసిందన్నారు. బీఆర్ఎస్ స్థానిక సంస్థలను నిర్వీర్యం చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు జిల్లా ఉపాధ్యక్షుడు యాట పెంటయ్య, బానోత్ శంకర్‌నాయక్, బొల్లు నరసింహయాదవ్, ఎడముల్ల అంజనేయులు, పాముల ప్రవీణ, రామచంద్రం, లెక్కల భిక్షపతి, నరేష్, బాలకృష్ణ, అనిల్, వేణు పాల్గొన్నారు.

బీసీల్లో చైతన్యం తీసుకురావడమే లక్ష్యం



మోత్కూరు : జెండా ఎగురవేసి మాట్లాడుతున్న నర్సింగరావు

మోత్కూరు : బీసీలను చైతన్యం చేయడమే మన ఆలోచన సాధన సమితి లక్ష్యమని ఆ సమితి (మాస్) రాష్ట్ర అధ్యక్షుడు కట్టెకోల నర్సింగరావు అన్నారు. ఆదివారం మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద మన ఆలోచన సాధన సమితి జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఉన్నటు వంటి అన్ని రాజకీయ పార్టీలు బీసీలను రాజకీయంగా ఎదగనీయకుండా కుట్రలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మన ఆలోచన సాధన సమితి నియోజకవర్గ నాయకులు లింగంపల్లి రఘువర్ధన్, నాయకులు శివార్ల శ్రీనివాస్, మర్రి అనిల్‌కుమార్, నిలిగొండ మత్స్యగిరి, కాంబోజు మహేందర్, బుంగపట్ల ప్రభాకర్, వెంకన్న, సోమేశ్వర్, అన్నెపు నర్సింహ, యాదగిరి, రాజు పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం: బీసీల్లో చైతన్యం తీసుకురావడమే లక్ష్యమని మన ఆలోచన సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోద మల్లికార్జున్‌గౌడ్ అన్నారు. ఆదివారం మన ఆలోచన సాధన సమితి ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం సాధన సమితి జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌ల సంఘం జేఏసీ అధ్యక్షుడు సుర్వి యాదయ్య, ఉప్పల వెంకటేశం, శికిలమెట్ల ప్రభాకర్‌రావు, కొప్పు రామాకృష్ణ, బైకని నరేందర్, సంపత్, సంజయ్, సాయికిరణ్, లక్ష్మణ్, కైసర్, రాజు, శ్రీకాంత్, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

మహనీయుల ఆశయసాధనకు కృషి చేయాలి



స్వామి వివేకానంద విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న నాయకులు

బొమ్మలరామారం : మహనీయుల ఆశయసాధనకు కృషి చేయాలలని బీసీ కమిషన్ మాజీ సభ్యుడు తల్లోజి ఆచారి అన్నారు. మండలంలోని హాజీపూర్ గ్రామంలో బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లుతో కలసి కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు ఫక్కీరు రాజేందర్ రెడ్డి సొంత నిధులతో ఏర్పాటు చేసిన రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్, స్వామి వివేకనంద విగ్రహాలను ఆవిష్కరించి మాట్లాడారు. స్వామి వివేకనందను స్ఫూర్తిగా తీసుకుని నేటి యువత సన్మార్గంలో పయనించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ఫలితంగానే అణగారిన వర్గాలకు రాజ్యాంగబద్ధమైన హక్కులు సంక్రమిస్తున్నాయన్నారు కార్యక్రమంలో .రాష్ట్ర ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మన్ ప్రొఫెసర్ ఇటికాల పురుషోత్తం , బీజేపి జిల్లా అధ్యక్షుడు ఊట్కూరి అశోక్ గౌడ్, జగన్ మోహన్ రెడ్డి, పడాల శ్రీనివాస్, సుధీర్ రెడ్డి, మంద్రహాస్, వినోద్ నాయక్, శంకర్ ,ఈశ్వర్ గౌడ్, చీర గణేష్, రామస్వామి, సతీష్, మహేష్ పాల్గొన్నారు.

సబ్సిడీపై యంత్ర పరికరాలు

భూదాన్‌పోచంపల్లి : ప్రభుత్వం రైతులకు సబ్సిడీపై ఇచ్చే వ్యవసాయ పరికరాలు అందుబాటులో ఉన్నాయని మండల వ్యవసాయాధికారిణి శైలజరెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. స్ప్రేయర్స్, రోటవేటర్, సీడ్ కమ్ ఫర్టిలైజర్ డ్రిల్, ట్రాక్టర్‌తో నడిచే పనిముట్లు అయిన డిస్కహారో,కల్టివేటర్, కేజీ వీల్, బండ్ ఫార్మర్, బ్రష్ కట్టర్, పవర్ టిల్లర్, గడ్డికట్టలు కట్టే యంత్రం(బేలర్) తదితర యంత్ర పరికరాలు ఉన్నాయని తెలిపారు. అవసరం ఉన్న రైతులు దరఖాస్తు ఫారమ్‌తో పాటు భూమి పాసు బుక్, ఆధార్‌కార్డు జీరాక్స్‌లను జతపర్చి దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ట్రాక్టర్ పరికరాలు కావాలిసిన రైతులు మాత్రం ట్రాక్టర్ ఆర్సీ, ఫొటోను జతపర్చి ఈ నెల 5 నుంచి వ్యవసాయశాఖ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. లక్షకు పైగా సబ్సిడీ ఉన్న యంత్రాలకు మాత్రం వ్యక్తిగతం కాకుండా రైతు సంఘాలకు మాత్రమే కేటాయించడం జరుగుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని మండల రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

అడ్డగూడూరు : వ్యవసాయ యాంత్రీకకరణ ఎస్ఎంఏఎం పథకం 2025–26 కింద మండలానికి 100 పనిముట్లు మంజూరైనట్లు మండల వ్యవసాయాధికారి పాండురంగచారి ఆదివారం ఒకప్రకటలో తెలిపారు. స్ప్రే పంపులు 76 , పవర్ స్ప్రేయర్లు 12, రోటవేటర్లు 4 , విత్తనం ,ఎరువులు వేసే యంత్రం ట్రాక్టర్‌తో డిస్కహారో కల్టివేటర్ , రోటివేటర్, పవర్‌టిల్లర్, బ్రష్ కటర్, బండ్ ఫార్మర్ , గడ్డి కట్టే యంత్రాలు మంజూరైనట్లు తెలిపారు.

తడక రమేశ్‌కు సన్మానం



తడక రమేశ్‌ను శాలువాతో సన్మానిస్తున్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

భూదాన్‌పోచంపల్లి : హైదరాబాద్‌లోని శిల్పారామంలో ఆదివారం జరిగిన జాతీయ చేనేత దినోత్సవ వారోత్సవాల్లో పాల్గొన్న పోచంపల్లికి చెందిన పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు, చేనేత టై అండ్ డై ట్రస్ట్ చైర్మన్ తడక రమేశ్‌ను కేంద్ర మంత్రి జి. కిషన్‌రెడ్డి శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో వీవర్ సర్వీస్‌సెంటర్ రీజినల్ డైరెక్టర్ డాక్టర్ అరుణ్‌కుమార్, శిల్పారామం ప్రత్యేకాధికారి కిషన్‌రావు, పద్మశ్రీ అవార్డు గ్రహీత గంజయ్య, పోచంపల్లి టై అండ్ డై అసోసియేషన్ అధ్యక్షుడు భారత లవకుమార్ పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలపై ఎస్ఎఫ్ఐ పోరాటం



పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

భువనగిరి : విద్యారంగ సమస్యలపై ఎస్ఎఫ్ఐ నిరంతరం పోరాడుతుందని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియా రాజు అన్నారు. ఈ నెల 11 నుంచి 13వ తేదీ వరకు నిర్వహించనున్న శిక్షణ తరగతులకు సంబంధించిన పోస్టర్‌ను ఆదివారం పట్టణ కేంద్రంలోని ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 20 నెలల గడుస్తున్న రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగ సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందన్నారు. పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను విడుదల చేయకుండా కాలయాపన చేస్తుందన్నారు. శిక్షణ తరగుతలలో భాగంగా ఈ నెల 11న పట్టణంలో విద్యార్థులతో కలిసి భారీ ర్యాలీ, 12,13వ తేదీల్లో శిక్షణ తరగుతులు నిర్వహించనున్నట్లు తెలిపారు. సమావేశంలో వేముల నాగరాజు, ఈర్ల రాహుల్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

వైభవంగా బోనాల మహోత్సవం



భువనగిరి : అర్బన్‌కాలనీలో బోనాల వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌రెడ్డి

భువనగిరి : పట్టణంలోని అర్బన్ కాలనీలో బోనాల పండుగను ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు బోనాలు ఎత్తుకుని ఊరేగింపుగా శివసత్తుల పూనకాలతో అమ్మవారికి ఆలయానికి తీసుకెళ్లి నైవేద్యం సమర్పిం మొక్కులు చెల్లించారు. వేడుకలో ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అవెజ్‌చిస్తీ, పార్టీ పట్టణ కమిటీ అధ్యక్షుడు కూర వెంకటేష్ పాల్గొన్నారు. పట్టణంలోని ఆర్‌బీనగర్‌లో ఉప్పలమ్మ తొట్టేలా కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో రవికుమార్‌పాల్గొన్నారు.

ముత్యాలమ్మ ఆలయంలో ఎమ్మెల్యే పూజలు

వలిగొండ : మండలంలోని అప్పారెడ్డిపల్లె గ్రామంలో ఇటీవల దాతల సహకారంతో నిర్మించిన బొడ్రాయి, ముత్యాలమ్మ ఆలయంలో ఆదివారం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో వాకిటి అనంతరెడ్డి, చిట్టెడి జనార్దన్ రెడ్డి, నూతి రమేష్, పాశం సత్తిరెడ్డి, సోలిపురం శ్రీకాంత్ రెడ్డి, సిఎస్ రెడ్డి, తుమ్మల యుగంధర్ రెడ్డి, తుమ్మల కృపాకర్ రెడ్డి, గుండు జగన్మోహన్ రెడ్డి పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలో ఆదివారం కురుమ సంఘం ఆధ్వర్యంలో బీరప్పస్వామి బోనాల ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మహిళలు బోనాలు ఎత్తుకుని డప్పు చప్పుళ్ళ, ఒగ్గు కళాకారుల విన్యాసాలతో ప్రదర్శనగా వెళ్లి స్వామివారికి బోనాన్ని నైవేద్యంగా సమర్పించారు. కార్యక్రమంలో తడక వెంకటేశం, భారత లవకుమార్, తడక రమేశ్, మాజీ కౌన్సిలర్ మోటె రజిత రాజు, బీరప్పస్వామి ఆలయ కమిటీ చైర్మన్ జట్ట రాజు, మైల భీములు, తంగెళ్ల దశరథ, తంగెళ్ల మల్లేశ్, గడ్డమీది నాగరాజు, కాలిన సత్యం, బుగ్గ లక్ష్మయ్య, తంగెళ్ల బాలకృష్ణ, సతీష్, గొరిగె రాజు, గొరిగె నర్సింహ, మైల జంగయ్య పాల్గొన్నారు.



భూదాన్‌పోచంపల్లి : బోనాలు ఎత్తుకుని వస్తున్న మహిళలు

కేంద్ర ప్రభుత్వ నిధులతోనే ఇందిరమ్మ ఇళ్లు



మాట్లాడుతున్న కర్రె ప్రవీణ్

యాదగిరిగుట్ట : కేంద్రం ఇచ్చిన నిధులతోనే ఇందిరమ్మ ఇళ్లు రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు కట్టిస్తుందని బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రచ్చ శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు కర్రె ప్రవీణ్ అన్నారు. యాదగిరిగుట్టలో ఆదివారం ఏర్పాటు చేసిన ఆ పార్టీ సమావేశంలో వారు మాట్లాడారు. కేంద్రం ఇస్తున్న పథకాలను ప్రజలకు తెలియకుండా కాంగ్రెస్ అసత్య ప్రచారాలు చేస్తుందని విమర్శించారు. సమావేశంలో ప్రధాన కార్యదర్శులు మందోజు నరేష్, జిల్లా భానుచందర్, దొమ్మాట ప్రభాకర్, ఆవుల సత్యనారాయణ, ఆలేటి కర్ణ, నాయకులు కర్రె లక్ష్మయ్య, బోడ బుచ్చిబాబు, వంశీ పాల్గొన్నారు.

స్నేహితుల దినోత్సవం

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలో స్నేహితుల దినోత్సవాన్ని ఆదివారం స్థానిక విద్యానగర్‌కాలనీలో మహిళలు ఘనంగా జరుపుకున్నారు.విద్యానగర్‌కాలనీ అభివృద్ధి కమిటీ కార్యాలయం వద్ద కేక్ కట్ చేశారు. ఫ్రెండ్ షిప్ బ్యాండ్లు కట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో అయ్యాడపు అజిత, ముత్యాల రామనర్సమ్మ, బొబ్బిళ్ల సుజాత, బొడ్డు నిర్మల, వీసం నిర్మల, ముత్యాల ప్రేమలత, లెంకల రాణి, వనం మమత, పోలోజు శ్రీలత, పారిజాత, బైరు మహేశ్వరి, పద్మ, ఉమ పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

రామన్నపేట : మండలంలోని దుబ్బాక గ్రామంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని సీపీఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం అన్నారు. ఆదివారం దుబ్బాక సీపీఎం గ్రామశాఖ ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహించి ప్రజా సమస్యలపై అధ్యయనం చేశారు. శ్మశాన వాటికకు వెళ్లే రోడ్డును బాగు చేయాలని, దెబ్బతిన్న మ్యాన్‌హోళ్లకు మరమ్మతులు చేయాలన్నారు. నిరుపయోగంగా ఉన్న పశుమిత్ర భవనాన్ని ఉపయోగంలోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గుండాల ప్రసాద్, గుండాల భిక్షం, గట్టు నర్సింహ, గోపయ్య, మేకల అశోక్, కంబాలపల్లి శ్రీశైలం, మత్స్యగిరి, గట్టు సందర్, మహేష్, గ్యార నవీన్, కొమ్ము పరమేష, నరేష్, గట్టు పురుషోత్తం పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కుమ్మర కులస్తులు రాజకీయాల్లో రాణించాలి

మోత్కూరు : కుమ్మర కులస్తులు రాజకీయాల్లో రాణించాలని శాలివాహన కుమ్మరి సంఘం జిల్లా కన్వీనర్ దడిపల్లి ప్రవీణ్‌కుమార్ అన్నారు. ఆదివారం కుమ్మరి సంఘం మోత్కూరు మండల అడ్‌హక్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కన్వీనర్‌గా మారుపాక భిక్షపతి, కో కన్వీనర్‌గా నరుకుడు బిందెల శ్రీనివాస్, కమిటీ సభ్యులుగా నేర్లకంటి మత్స్యగిరి, నిలిగొండ కృష్ణ, మారుపాక పవన్‌కుమార్, చేతరాశి వీరస్వామి, చంద్రయ్య, మారుపాక శేఖర్‌లను ఎన్నుకున్నారు. సమావేశంలో జిల్లా కో కన్వీనర్ ఓరుగంటి గోపాల్, ఆంజనేయులు, చిన్నగారి బలరామ్, కృష్ణ, గుమ్మడెల్లి భాస్కర్, నిలిగొండ అశోక్, వీరస్వామి, అంజయ్య, బొడ్డుపల్లి సైదులు, గోవర్ధన్ పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు

అడ్డగూడూరు : మండల పరిధిలోని కోటమర్తి గ్రామంలోని జెడ్పీ ఉన్నత పాఠశాల 1995–96 బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నా రు. అనంతరం విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నర్స య్య, ఉపాధ్యాయులు నారాయణ, రాములు, వీరయ్య, గోవర్ధన్, వెంకట్ రెడ్డి, రామ్‌రెడ్డి, జవాన్, వెంకటరమణ, రామచంద్రయ్య, ప్రభాకర్, సుజ్ఞాన్, వెంకటయ్య, రఘువర్ధన్ రెడ్డి, పూర్వ విద్యార్థులు వేముల పుష్పలత , నాయిని అనిత, సుధాకర్ గౌడ్, చంద్రమోహన్, నాగరాజు పాల్గొన్నారు.

బీజేవైఎం మండల అధ్యక్షుడిగా చంద్రవాస్ యాదవ్



చంద్రవాస్ యాదవ్

భూదాన్‌పోచంపల్లి : బీజేవైఎం మండల అధ్యక్షుడిగా మండలంలోని కనుముకుల గ్రామానికి చెందిన మేకల చంద్రవాస్‌యాదవ్‌ను నియమిస్తూ ఆదివారం బీజేపీ దళితమోర్చ జాతీయ కార్యవర్గ సభ్యుడు వేముల అశోక్ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. నియామకానికి సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని గౌస్‌కొండ గ్రామానికి చెందిన తుపెల్లి లక్ష్మమ్మకు ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి సహకారంతో సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన రూ.60వేల చెక్కును ఆదివారం కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు మర్రి పాండురెడ్డి, ఉపాధ్యక్షుడు వంగూరి రవి, కార్యదర్శి కాసుల గోపి అందజేశారు. ఇంద్రియాల గ్రామానికి చెందిన బోయిని గండయ్యకు మంజూరైన రూ.14వేల చెక్కును గ్రామ శాఖ అధ్యక్షుడు పానుగంటి లింగస్వామి బద్దం రాజేశ్వర్ అందజేశారు. ఆయా కార్యక్రమాల్లో రాజారాం, సురేందర్‌రెడ్డి, అనిల్‌కుమార్, ప్రవీన్‌కుమార్, శ్రీశైలం రహఖ్యరెడ్డి, బాలమైసి రాజు, రవి, శ్రీధర్‌గౌడ్, తశ్వన్ రెడ్డి, గణేశ్, బీమగారి నాగరాజు పాల్గొన్నారు.